Reg. No. M. 3152.

15-7-49 శుక్రవారము

# జమీన్‌రైతు

ESTD-1930 | 2 అణా

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

| సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 28 |
|---|---|---|



మద్రాసు ప్రభుత్వ పారిశ్రామిక శాఖామంత్రి

శ్రీ సి: పెరుమాళ్లస్వామిరెడ్డియార్

9-7-49 తేది మద్రాసునుండి కారులో గూడూరువచ్చి ప్రభుత్వ పింగాణి ఫ్యాక్టరీని తనిఖీచేసి పోయిరి. వీరి యీ కార్యక్రమం కలెక్టరుకు తెలియదా, గూడూరు సబ్‌కలెక్టరుకుగూడా తెలియదట. అంటే Surprise visit అని మనం అర్థంచేసుకోవాలి?

## లోకాభిరామాయణం

★

చుండి జగన్నాథం

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీని అఖిలభారత పార్టీ పక్ష్యందుచేసిందని తెలియగానే, ఏ కారణం చేత? అని ప్రశ్నల పరంపరబయలుదేరినవి. జూలై 'కమ్యూనిస్టు'సంచికలో (సంపుటం 2) 21 వ పేజీమొదలు 89 వ పేజీవరకు ఎడిటోరియల్ బోర్డు ప్రకటనద్వారా, ఆ కారణం వెల్లడైనది.

ధనిక రైతులను గ్రామాదులలో కూడగట్టుకుని నెహ్రూ ప్రభుత్వంమీద గెరిల్లా యుద్ధాలు సాగించగలమని ఆంధ్రకామ్రేడ్స్ భావించడం చాలా బుద్ధిపొరపాటు - అని ఆ ప్రకటనలో వ్రాశారు.

వ్యవసాయపు కూలీలను, పేదరైతులను, ఇతర పేదప్రజలను, బస్తీ కార్మికులను సంఘటితపరచి. ధనికవర్గమును చేరుపరచి పోరాడుటే విప్లవమార్గం, కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత ధోరణి - అనికూడా అందులో తెలియజేశారు. అంతేకాని, గబుక్కుని విరుచుకపడి, ఒకానొకలోనన హఠాత్తుగా అధికారాన్ని చేబట్టడం సంభవమని ఆంధ్ర కామ్రేడ్స్ భావించరాదనికూడా అందులో వ్రాశారు.

అంటే పోలీసు, ఖూనీలు, కొంపలమీదికి దూకుట్లు కర్తవ్యంకాదని ఆంధ్ర కామ్రేడ్సును అఖిలభారతం హెచ్చరించిందని మనం ఊహించవచ్చునా?

నెహ్రూప్రభుత్వాన్ని నిర్మూలించే పాలసీని అఖిలభారతం పునరుద్ఘాటించినది. అయితే, దేశంలోని అశేషప్రజానీకంలో అత్యధికభాగం యింకా నెహ్రూ సర్కారు నైజమును గ్రహించలేదుగనక జాగ్రత్తగా ప్రచారంచేసి, కష్టజీవులకు ఆప్రభుత్వం తమదికాదని అనుభవైక వేద్యమయ్యేవరకూ పోరాడవలసిందని ఆంధ్ర కామ్రేడ్సుకు హెచ్చరిక చేయడమైనది.

తెలంగాణాలో సాయుధ విప్లవయత్నం లగాయతు కలకత్తాలో-బొంబైలో సాధారణ ట్రేడ్‌యూనియన్ రంగంలో సర్కారు తీర్పులలయెదుట హాజరుకావడంవరకూ-అన్నీ ఏ మహోద్యమంలోని వివిధ రంగములనికూడా హెచ్చరిక చేయడమైనది.

★

లోగడ లోకాభిలో, మనగ్రామాలలో ధనికరైతులు పార్టీలుపడి కమ్యూనిస్టులను బలపరచిన విధానం ప్రస్తావించబడిన విషయాన్ని ఈ సందర్భంలో పాఠకులకు జ్ఞాపకం చేస్తున్నాను.

★

లోగడ లోకాభిలో ప్రస్తావించిన మరొక అంశంకూడా 'కమ్యూనిస్టు' ప్రకటనలో ఆమోదంపొందిన దృశ్యంగూడా చిత్రంగానేవుంది!

చైనాలో మావ్ దేశయపెట్టుబడివర్గాన్ని బలపరుస్తూ యింపీరియలిజమునెదిరించి సోషలిజం నిర్మించేపద్ధతి అపూర్వంగా వున్నదని లోకాభిలో వ్యాఖ్యానించాము.

కాని ఆంధ్రకమ్యూనిస్టుపార్టీ నేత్తలు మావ్ దృక్పథాన్ని అదర్శంగా పేర్కొన్నారు. ఆ ధోరణిని ఖండిస్తూ కమ్యూనిస్టు పత్రికటనలో యిట్లన్నారు.

"నిజానికి మావ్ ప్రతిపాదనలను ఏ కమ్యూనిస్టుపార్టీకూడా అంగీకరించ జాలదు. ప్రపంచమంతటా కమ్యూనిస్టుపార్టీలు సమీకరించే లోకపరిస్థితికి మావ్ ధోరణి భిన్నంగావున్నది. ఇదుగో చూడండి మావ్ గావించిన ఈ మహా ఘోరమైన ప్రతిపాదనను ఆలోచించి, అంతర్జాతీయంగా అవలంబించ దలచినది:- ప్రతిపాదన సారం:- 'కాపిటలిజమునకు విముఖంగా వుండక, దానిని వృద్ధిచేయవలెనని చైనా కమ్యూనిస్టుపార్టీ ఎందుకు అభిలషిస్తున్నదో కొందరికి అర్థం కావడంలేదు. దేశీయ పెట్టుబడివర్గం చాల బలహీనంగా వున్నది. మనకు అక్కరలేనివి విదేశ సామ్రాజ్య వాదము, దేశీయ భూస్వామిక విధానము".

"ఏమార్క్సువాది ఇట్టి అభివృద్ధి నిరోధక ప్రతిపాదనతో ఏకీభవించలేడు."

ఆప్రకటనలోనే మరొకచోట మావ్ ధోరణిని ఇంకాగట్టిగా విమర్శించారు:

"కాపిటలిజమును వృద్ధిచేసే (మావ్) ప్రతిపాదన అభివృద్ధి నిరోధకం, విప్లవద్రోహకం అని సుస్పష్టం."

పరే మావ్ చేయదలచినవి విప్లవాత్మకమైనవి గనక పరవాలేదనికూడా ఆ ప్రకటనలో అన్నారు.

రష్యా విప్లవ పాఠాలను సోవియట్ సోషలిస్టు విధానమును మావ్ సరిగా గ్రహించలేదని విమర్శించి, తూర్పు యూరపులోని తొమ్మిది దేశాల కమ్యూనిస్టుపార్టీల సభలో కామ్రేడ్

కొరవ 12 వ పేజీలో—

# జోషీ ధోరణికి తిరిగి శతమానం చదివించారు. రణదివే జండా ఎగురుతున్నది. సుందరయ్య బృందానికి అన్నివిధాలా అజ్ఞాతవాసమే మిగిలింది!


## చందాలివ్వని పెద్దలు

శ్రీ పణతుల శేషయ్యగారు
దేవస్థానం గుమస్తులు.
పంట్రంగం,
దుగరాజుపట్నంపోస్టు

చందాబాకీ రు 3-0-0 లు. 4 మారులు కార్డులు, 4 మారులు వి. పి. లు పంపబడినవి. కాని ఏ జవాబులేదు.

పల్లెటూళ్ళచందాల అవస్థ ఎట్లావుంటదో చూడండి! పత్రిక చదవడానికి తెలిసిన పెద్ద మనిషికి, తెప్పించుకోవడానికి తెలిసినపెద్ద మనిషికి చందాయివ్వడానికి తెలియదా? తెలియనివాడు, అమాయకుడు కాడు. ఒక దేవాలయానికి గుమస్తలంతటివాడు. యీ కొద్దిపాటి చందాను యెగగొట్టడం యెంత దుర్మార్గమో ఆలోచించండి! చందాచెల్లించ లేనివాడు "నా కక్కరలేదుబాబో" అని ఒకముక్క వ్రాస్తే యెంతన్యాయంగా వుండును.? పత్రికలకు యీలాటిచీడపురుగులు యెంతత్వరగా అంతరిస్తే అంతమంచిది.

ఇంతటనైనా యీ పెద్దమనిషి ఖర్చులతో రు 4-4-0 లు చెల్లించడం ఆయనపరువు, మాకు సహకారంగా వుండగలదని మనవి.

—జమీన్‌రైతు పత్రికాధికారి.

భారతీయ నృత్యనికేతన్ – నెల్లూరు

కావలి డిప్యూటీకలెక్టరు శ్రీ యు. వెంకటేశ్వర్లు బి. ఏ. గారి కుమార్తె

నాట్యసుందరి శ్యామాకౌండిన్య

శ్రీ నటరాజ్ రామ్‌కృష్ణగారి శిష్య

★ భరతనాట్యము ★

కథక్
మణిపూరి
నృత్యాలు

యునైటెడ్
నేషన్సుశిశునిధి
సహాయార్థం



నెల్లూరుటౌనుహాల్లో — జూలై 18 తేది

కందుకూరులో — జూలై 21 తేది

ఆర్. ఎస్. మలయప్పగారి సతి. ప్రెసిడెంటు. రావుసాహెబ్ సి. సుబ్బయ్యశెట్టి సెక్రెటరి

యు. యన్. ఏ. ఫండు కమిటీ.

# నెల్లూరు గుసగుసలు

—విమర్శకుడు—

## జిల్లాబోర్డు ఎన్నికలు

16 తేది జిల్లా కాంగ్రెసు 5 మంది కాండిడేట్ బోర్డును నిర్ణయిస్తున్నది. ఈ 5 గురిని ఏ పక్షానికి సంబంధించని నిష్పాక్షికులను నిర్ణయిస్తే బాగుంటుంది.

ఈ కమిటీవారు నిర్ణయించే బోర్డుసభ్యుల పేర్లను ముందుగా ప్రకటించవద్దని రాష్ట్ర కాంగ్రెసు ఆదేశిస్తున్నది. అంటే ఎలెక్షను పేరులు ప్రథమం ప్రకటించలేదు కాబట్టి ఒకవేళ ఎలెక్షను అనివార్యమైనట్లయితే అనవసర పగ బాగ్లెంటుకుని రావాలు?

కనిగిరి మునసబ్ బి. మాలకొండారెడ్డిగారు తాను యిండిపెండెంటుగా నిలుస్తాననీ, కాంగ్రెసును సపోర్టు చేస్తాననీ అంటాడు. మనిషి మంచివాడే, గాని అలాంటి హామీలు లాభంలేదు. వ్యతిరేకంగా పోటీచేసే ప్రతివ్యక్తీ అదేమాట చెప్తాడు. అంతమాత్రంచేత కాంగ్రెసు అభ్యర్థిని నిలబెట్టకపోవడం బలహీనమౌతుంది.

## 'కంచుకాగడా'

దీని పూర్వజన్మ జన్మకాల నక్షత్ర వృత్తోక్త ఆచార సాంప్రదాయ మర్యాద వ్యవహారాలను బట్టి 3 వ కాగడాలోకూడా జమీన్‌రైతు మీద "కాకిగోల" వుండనే వున్నది. అసలు యీ కాకేమిటి. దీనిగోలే ప్రత్యేకము. "తెల్లని కాకులుండవు" అన్నాడు గాని యీ ఎర్రకాకి సంగతి సుమతి గుర్తించినట్లు లేదు. 'ముంతెడు నీళ్లకే వులిక్కిపడితే, లావెడు నీళ్లు ఎవరుపోసుకుంటారు' లెండి!

1—7—49 జమీన్‌రైతు ప్రథమపుటలోని "ఆత్మకూరు తాలూకాలో కమ్యూనిస్టు ఉపద్రవం" అన్న శీర్షికలోని "కమ్యూనిస్టు ఉపద్రవం" అనే పదాన్ని దీసుకొని రెండు, మూడు కాగడాల్లో సంపాదకీయం వ్రాస్తున్నారు. ఆపుటలోని వ్రాతూరు విషయాల మీద వరుసగా సమాధానాలు ప్రకటింపబడబోతున్నవి. ఇదంతా కూడా యీ కాగడాలో గర్భితమైన రహస్య వృత్తమనే పాఠకులు గమనిస్తారు.

జమీన్‌రైతులో జరిగిన యిష్టాగోష్టిని కూర్చి యీ కాగడాకు కడుపుమంటకు కారణం లేకపోలేదు. కాంగ్రెసులోని యిరుపక్షాలు ఏకీభవిస్తే యీ ఎర్రకాకిగోల ఆనాటికి పరిసమాప్తమౌతుందని భయం పాపం!

రాఘవయ్య, రామకృష్ణారెడ్డి, ఏ. సి. రెడ్డి వంగల్లు వీరిలో అంతర్భేదాలెన్నివున్నా, ఒక పార్టీకి సంబంధించినవారే! ఏనాడైనా ఒకటిగా కలసిపోవలసినవారే! ఎర్రకాకిగోలను సంఘటిత శక్తితో ప్రతిఘటించవలసినవారే! కావున వీరిలో వీరికి భేదాలు కల్పించేట్లు, ఒకరిఅండను చేరి మరొకరిమీదికి ధనస్సును ఎక్కుపెట్టాలనిచూస్తున్నది. రహస్యమెందుకు? ఏ. సి. అండచేరి రాఘవయ్య ప్రతిభృతులను చెండాడజూస్తున్నది. ఇది సాగని పని. దీనిరహస్యం మా బోళాభాయ్ ఏ. సి. యీనాడు గమనించలేకున్నా, రేపైనా తెలుసుకుంటాడులెండి!

మాటలోమాట! 'తెన్నేటి రాఘవయ్యకు అడవిజన్య' అనే కరపత్రాన్ని నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ 8.7.49 తేదీన ప్రెస్‌పేరులేకుండా ప్రకటించింది. ఆత్మకూరు కమ్యూనిస్టుల పాదాలిదిలోకూడా యిలాటి కరపత్రాలే ప్రెస్‌పేరులేకుండా ప్రకటించబడినవి. దేశ్యాక్షర్తి కాకపడి కొన్ని ముద్రణాలయాలు యీ కక్తి కూడా మాత్రం పులాహీనం వహించలేదుగాదా. [illegible]

మీద మాట్లాడినసందర్భాన్ని తిరస్కరించుకొని యీ కరపత్రం వేయబడ్డది. రాఘవయ్యపేరు నామకేవాస్తేవాడినా, ఆద్యంతాలు కాంగ్రెసు పక్షాన్నే దూషిపోసినది. కావున అంతర్భేదాలుగల కాంగ్రెసుపక్షం సమైక్యదృష్టితో యిట్టిప్రచారాలను అరికట్టడం అవసరం.

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ యిప్పుడు రెండవరంగంలో ప్రవేశించింది. ఈదశలో భయపెట్టే పట్టంలో కృషిచేస్తుంది. భయపెడుతుంది కూడా! అధికార్లు, ప్రజలు యీ గోముఖ వ్యాఘ్రాలను కనిపెట్టి శాంతి స్థాపనకు తోడ్పడుదురుగాక:

ఓం శాంతి శ్శాంతిః

## కమ్యూనిస్టు అరెస్టు

1–3–48 నుండి పరార్లోవున్న యిల్లయిపాలెం కమ్యూనిస్టు షేక్ కాశీసాబు 5–7–49 తేది రామాపురంలో కోవూరు సర్కిలు, సబ్ యిన్‌స్పెక్టరు పట్టుకొన్నారు. కాశీసా పెక్కుబలం చూపి పారిపో ప్రయత్నించాడటగూడా!

## లంకోజనపల్లి కరణం ఖూనీ

దర్శిడివిజన్, దర్శితాలూకాపురస్థుడైన లంకోజనపల్లె కరణం కారుమంచి రామచంద్రయ్య 9 తేది సా॥ లంకోజనపల్లెనుండి దర్శికివస్తుండగా దారిలో ఖూని చేశారు.

అనుమానంమీద ఆగ్రామ రైతును, అతని కుమార్లు, అల్లుడు మొత్తం 4 గురుని అరెస్టు చేశారు. కేసు పోలీసు దర్యాప్తులోవుంది. రైతులకు, కరణానికి భూముల సాగు విషయంలో జరిగిన ఘర్షణఫలితమే యీ ఖూనీకి కారణంగా వుండవచ్చునంటారు.

—మా విలేఖరి.

## గూడూరులో ధర్మరాజుల తిరునాళ్ల

★

### కార్యక్రమణిక

యీనెల 22 తేది శుక్ర అంకురార్పణ, ధ్వజారోహణ 23 శని, తీర్థవాది 24 ఆది, ఎల్లప్రొక్కుడు 25 సోమ, పాండవజననము 26 మంగళ, లక్కకోట దహనం 27 బుధ, హిడింబవధ 28 గురు, బకాసురవధ 29 శుక్ర, ద్రౌపదీస్వయంవరం 30 శని, రాజసూయయాగం 31 ఆది, సభదోళాల, ద్రౌపదీవస్త్రాపహరణం. ఆగష్టునెల 1 తేది సోమ, తపస్సుమాను 2 మంగళ, అరణ్యపర్వకథ, 3 బుధ విరాటపర్వకథ 4 గురు, జట్టియుద్ధము 5 శుక్ర, కీచకవధ 6 శని ఉత్తరగోగ్రహం 7 ఆది, కృష్ణరాయబారం 8 సోమ, అలుగు నిలుపుట, ఇలావంతునిబలి 9 మంగళ, దుర్యోధనవధ 10 బుధ, అగ్నిగుండం 11 గురు. రథోత్సవము 12 శుక్ర ధ్వజావరోహణం 13 శని పట్టాభిషేకం 14 ఆది. విందులు. (సమాప్తి)

హిందీ
చంద్రలేఖ
వచ్చేవారం నెల్లూరులో
ఏహోలు!

(6వ పేజీ తరువాయి)

## నెల్లూరు తా.

ఇందుకూరుపేట:- పట్నం బాలిరెడ్డి ఒక్కడే చేశాడు. కాకుటూరు లింగమూరు కాంగ్రెస్‌తో పోటీదానికి సిద్ధపడుతున్నాడు. కాని యిక్కడ బాలిరెడ్డిగారు ప్రధానం. కాంగ్రెస్‌తో పోటీ గావున అన్నివిధాలు అనుభవించి రాజకీయ పరిజ్ఞానం బుద్ధివున్న లింగమూరు వరులు కోరడం చాలాబాగా వుంటుంది. పైమంది ఆలోచించండి!

* * *

ముత్తుకూరు:- దువ్వూరు వీరరాఘవరెడ్డి ముత్తుకూరు సుందరరామరెడ్డి యిద్దరూ వేశారు. వ్యక్తిగతంగా చూచినా ఏపార్టీవారైనా సుందరరామిరెడ్డి కివ్వడమే యిక్కడ సబబుగా వుంటుంది.

* * *

నెల్లూరు, కొమ్మూరు:- మనుబోలు ఆదినారాయణరెడ్డి, సోమిరెడ్డి ఆదినారాయణరెడ్డి. యీ యిద్దరు ఖద్దరు వేస్తారు. అంతకంటే ఒకరికంటె ఒకరికి ఎక్కువ క్వాలిఫికేషన్లు ఏమివున్నవో వాళ్లే చెప్పదగుండి. యిద్దరూ మంచివారే!

స్త్రీల రిజర్వుడుసీటుకు:- మేరీ జ్ఞానమ్మ నాయుడు అనే రోమన్ కేథలిక్ మతస్థురాలు వేసింది. యిది క్రైస్తవ స్థానంకాదు. ఈమె ఉత్తమ సంస్కారాత్మికవాదుకూడ ఖద్దరువేసిన పాపానపోలేదు. ఖద్దరు పేలిక ధరించనివారినికూడ కాంగ్రెస్‌చిహ్నంలో యిక్కించమంటారే ఏం కర్మం కాలిందయ్యా! ఆ యల్లాడి అన్నపూర్ణమ్మగారిని నియమించండి. ఎంత యుక్తియుక్తంగా వుంటుందో?

## రాపూరు తా॥

పొదలకూరు, రాపూరు, చిత్తలూరు:- పాలకొండ రామిరెడ్డి, కొల్లపనేని రామానాయుడు గారలు జనరల్ స్థానానికి వేశారు. న్యాయమైతే రామానాయుణ్ణే సెలెక్టుచేయాలిగాని, ఏవిషయంలోనైనా ముందుకొచ్చాడా? సమర్థతలేదు, కార్యదక్షతాలేదు, మాటనిలకడాలేదే! అతని తమ్ముణ్ణి వేసినా బాగుండేది. రావణాస్వస్తి, రాఘవాస్వస్తి అంటాడు యీరామానాయుడు.

స్త్రీల ప్రత్యేకస్థానం:- కోబాక రుక్మిణమ్మ, నక్కా రంగనాయకమ్మ, కలిమిలి సుబ్బలక్ష్మమ్మ వేశారు. కోబాక రుక్మిణమ్మకు ఆత్మకూరుతాలూకాలో స్థానమిచ్చి, ఇక్కడ రంగనాయకమ్మను నియమిస్తె బాగుంటుందేమో?

* * *

రాపూరు — నైదాపురం:- నలమోరు నర్సారెడ్డి, గంగిశెట్టి వెంకటరత్నం వేశారు. నలమోరు చాలాకాలంగా పరిత్యక్తంగా, పరోక్షంగా కాంగ్రెస్‌ను సేవించచివాడు. గతపర్యాయం జిల్లా బోర్డుకుగా గ్రామమునసబు పనినివదలుకున్నాడు ఇక గంగిశెట్టి నిన్న మొన్నటిదాకా ప్రభుత్వ ఉద్యోగం, ఎస్టేటులో జమీందార్లవద్ద ఏకెంటుగిరి సాగించి నిన్ననేడు కాంగ్రెస్ మతం పుచ్చుకున్నాడు. పట్టుమని ఒకపనిలో కాలునిలువదు. ఈ దఫాకు గంగిశెట్టిని విరమించుకో మనండి. బాగుంటుంది. ఇంతేకా నలమోరు నర్సారెడ్డిగారి మితుప్రియుతోపాటం జమీందారుని నిజతత్వమేమిటో తేలిపోతుందికూడా.

## వెంకటగిరి తా॥

వెంకటగిరి:- దరఖాస్తులేదు. కల్యాణరావుగారి కివ్వడం న్యాయంగా వుంటుంది.

రిజర్వుడు:- అనవల్లి తులశయ్య. ఒక్కడే దరఖాస్తు.

* * *

పిడ్డాగుంట:- గుజ్జలపూడి వెంకటసుబ్బానాయుడు, రంగినేని రామానాయుడుగారలు వేశారు. గతపర్యాయం కాశీపరెడ్డితో పరం వెంకటసుబ్బానాయుడు. వదలుకొన్నాడు. చాలాదినాలుగా నిద్దర కాంగ్రెసువాదిగా, ప్రైవేటిగా

## జమీన్దారీల స్వాధీనం

మన రాష్ట్రంలో, జమీన్దారీ రద్దు చట్టప్రకారం, ప్రథమంగా కొన్ని ఎస్టేట్లను స్వాధీనపెట్టుకోడం 20 రోజులలో ప్రారంభమౌనుందని అతి రూఢియైనవార్త.

* * *

రద్దుచట్టంపై ఫెడ్రల్ కోర్టుకు అప్పీలు చేయుటకు జమీన్దార్లంతా సన్నాహపడుతున్నారని కూడా తెలుస్తున్నది. ఆ కాస్త కంపెన్సేషన్‌కూడా గుటకాయస్వాహా కావడానికే యీ దుర్బుద్ధి!

పనిచేస్తున్నాడు. తప్పక అతనికే ఛాన్సు యివ్వ వలసి వుంటుంది. రంగినేని నాయుడు; 'చిన్న తప్పు చేడాల్లో' ముందున్న దిలేవయ్యా ముసల్లె పండగ. ఈదఫాకు విరమించుకోవడం శతవిధాల మంచిది.

## గూడూరు తా॥

గూడూరు కోట:- నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి యస్. పెంచలయ్య, అమరా శివయ్యగారలు వేశారు. చంద్రశేఖరరెడ్డి కొత్తగా రాజకీయాల్లో చొచ్చుకున్నాడు. తూర్పుపరగణాకు పట్నంగట్టి పనిచేయించుకోవడానికి ఉపకరించేవ్యక్తి, త్యాగి, కార్యదక్షుడు. అతన్నే సెలెక్టుచేయండి.

• • •

తొక్కవరం:- వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఒక్కడే.

• • •

యల్లసిరి:- చెన్నారెడ్డి పిచ్చిరెడ్డి, వాకాటి శివరాం రెడ్డిగారలు వేశారు. పిచ్చిరెడ్డికూడా మంచివాడు. ఒకమాటు అతనికి ఛాన్సుయివ్వడం బాగుంటుంది.

## సూళూరుపేట డివిజన్

నాయుడుపేట:- రావు వెంకటసుబ్బయ్య, దువ్వూరు ఎల్లారెడ్డి, ఈ యిద్దరిలో యెవరిన్ని సెలెక్టుచేసినా చింతలేదు.

• • •

సూళూరుపేట:- వేనాటి వెంకటరెడ్డి, వేలంపాక శ్రీనివాసులురెడ్డి, యీ యిద్దరు జనరల్ సీటుకువేశారు. వెంకటరెడ్డి జగమెరిగిన శాసనుడు. నాగపూరుపతాక సత్యాగ్రహాదినాలు మొదలు, యీనాటివరకు నిరుపమానమైన కాంగ్రెసు సేవ చేయోగ్యుడు. ఈ శ్రీనివాసులురెడ్డి ఎవరో విచారించి చెపుతాను. ఏమైనా ఆసీటు వెంకటరెడ్డిదే.

అయితే కాంగ్రెసులో రెండవముఠావారు భీమాలవారిపాలెం సైనా మొహద్దీన్ సాహెబు కొడుకును ప్రోత్సహించి కాంగ్రెసుమీదకు పోటీ చేయిస్తారట. సిగ్గు! సిగ్గు!! సాహెబ ధనవంతుడు, డబ్బు పారిస్తాడు, ఆప్రాంతంలో పలుకుబడీ కూడ వున్నది. కాని కాంగ్రెసుమీద పోటీచేయవలసిన పరిస్థితులు ఎందుకొచ్చినవి? కాని ముందు చూద్దాము. ఓ కాంగ్రెస్ యీ. వేణుగోపాలరెడ్డి, జగన్నాథరెడ్డిగారలూ! మీ కోటను మీరు కాపాడి కాంగ్రెస్‌ను గెలిపించండయ్యా!

ఓం శాంతి శ్శాంతిః.

---

## కమ్యూనిష్టులు — కాంగ్రెస్‌వాదుల కర్తవ్యం : సభ

---

17-7-49 తేదీనా॥ నెల్లూరు తిప్పరాజువారిసత్రం వద్ద జరుగును. కమ్యూనిష్టులు - కాంగ్రెసువాదుల కర్తవ్యమునుగూర్చి పలువురుపన్యసింతురు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు అధ్యక్షతవహింతురు.

